

# ఓ

పాలపర్తి ఇంద్రాణి

**BANDI RAA**

Palaparthy Indrani

© Palaparthy Indrani



| | | |
|---|---|---|
| First Impression | : | 2016 |
| Price | : | Rs.100; $8 |
| Copies | : | 500 |
| DTP | : | Wahed Abdul |
| Cover Design | : | Ramana Jeevi |
| Cover Page Photo Courtesy | : | Kandukuri Ramesh Babu |
| Book Publishing Works | : | JV Publications<br>jyothivalaboju@gmail.com |
| Printed at | : | Karshak Art Printers,<br>Vidyanagar, Hyd.44 |
| Copies Available | : | Jyothivalaboju, Ph: 80963 10140<br>Visalandhra, Navodaya and<br><br>& All Major Book Shops |

## అ లో...


| | |
|---|---|
| పేరులో ఏముందంటే... | 9 |
| బిలబిలా బొద్దింకలు | 11 |
| సీసాల్లో పిల్లలు | 17 |
| ఆల్ ఫాల్‌డౌన్ | 22 |
| ఓం హ్రీం ఫట్ - హ్రీం క్రీం లట్ | 27 |
| టంగుటూరి మిరియాలు తాటికాయంతేసి | 32 |
| తిక్కపుట్టించే కల | 36 |
| నిద్దుర మత్తున మాయమాయ | 40 |
| ఎలుగుబంటి - అందగత్తె | 45 |
| ఒలింపిక్ జ్యోతి - శనగపిండి పొట్లాం | 49 |
| కవి మరణం | 52 |
| అమ్మమ్మ | 56 |
| నిమ్మ చెట్టు మీద తేనెతుట్టె | 60 |
| ఒంటరి మనిషి | 64 |
| పెళ్ళి | 68 |
| నాన్న - ఆనందు | 72 |
| ఈ పుస్తకము అమ్ముట కొనుట నేరము | 77 |
| అప్పుడు దేవాలయము తెర రెండుగా చిరిగెను | 83 |
| నాన్నతో నడక | 88 |
| కృష్ణపురాణం | 95 |
| తల్లి - కూతురు | 99 |

| | |
|---|---|
| కళ కళ కళ | 102 |
| మేకల పార్వతీపతి & మేకల రంగనాయకి | |
| బాలికోన్నత పాఠశాల | 106 |
| అమెరికాకు ఎటేపెళ్ళాలండీ? | 111 |
| పట్టువదలక బట్టీపట్టు | 115 |
| బంకమట్టితో బొమ్మలు | 120 |
| పాతసామాన్లకి ఉల్లిపాయలు | 122 |
| టైలర్ రాముడు | 125 |
| నాన్న సైకిలు పోయింది | 128 |
| కాలచక్ర - అమరావతి | 132 |
| ఒక్క కుక్కనీ వదలర్రోయ్ | 136 |
| మాకూ స్వాతంత్ర్యం కావాలి - సోడాబుడ్డి హత్య | 139 |
| సునీలు తప్పిపోయాడు | 143 |
| నాన్నా - శారద | 147 |
| విందు | 149 |
| తాండ్రపాపారాయుడి కాళ్ళు | 152 |
| టక్కుం టిక్కుం టైపింగులు | 155 |
| తాతయ్య వీలునామా | 158 |
| నాన్న వెళ్ళిపోయారు | 161 |
| ఇంటికి వెళ్ళాలి | 163 |

# సీసాల్లో పిల్లలు

ఇసుకలో పురుగులు
పరుగులు తీస్తుంటే
మనసు పొరల్లో కదిలే
గతకాలపు గుర్తులు

గాలిలో పూరెక్కలు
ఎగురుతూ ఉంటే
రెపరెపా అల్లల్లాడే
తీరని ఆశలు

ఎండలో నీడలు
కదిలిపోతూ ఉంటే
కనిపించీ కనిపించని
మరణించిన మిత్రుల జాడలు

ఈ తోటలో మనఃశరీరాలు
సొమ్మసిల్లి పోతూ ఉంటే
చెవుల్లో రొదపెడుతూ
ఎవరెవరివో మాటలు

**నా**న్న, తాతయ్య, కుతూహలం, మాధవ్ మామయ్య, మామ్మ, అమ్మమ్మ అందరూ కాలమనే కలలో కరిగిపోయారు.

బతికి ఉన్నప్పుడు వాళ్ళెన్నో కలలు కన్నారు.

మాట్లాడారు.

పోట్లాడారు.

ఎన్నో పనులు చేసారు.

బాధపడ్డారు

గంతులేసారు.

వాళ్ళ గురించి మాట్లాడుకునే వాళ్ళెవరైనా ఉన్నారా ఇప్పుడు? వాళ్ళకు భౌతిక కాయాలు లేవిప్పుడు. కీర్తికాయాలూ సంపాదించుకోలేక పోయారు.

ఒక సమాధి మిగిలిన సమాధుల్ని ఒక అనాథ పిల్లవాడు తోటి అనాథలను చూస్తున్నట్టు నిర్లిప్తంగా నిలబడి ఉంది.

దాని చుట్టూ పచ్చిక చక్కగా పెరిగి ఉంది. నా చేతి సంచి పక్కనపెట్టి ఆ సమాధికి ఆనుకొని మెత్తని పచ్చికలో నా శరీరాన్ని కూర్చోబెట్టాను.

పక్కన ఏదో చెట్టు ఉంది. చల్లని నీడ కూర్చోడానికి అనుకూలంగా ఉంది. జ్వరం వచ్చినట్టుగా ఉంది. మళ్ళీ దగ్గు వస్తోంది.

జ్వరం వచ్చినప్పుడు నేను పడుకున్న మంచం చిన్నదైపోయినట్టు, నేను గది పట్టనంత పెరిగి పోయినట్టు, బ్రెడ్డు ముక్క గోడలాగా నిలబడి ఉన్నట్టు, నీటిచుక్క నా తలకాయంత పెద్దదైపోయి గాలిలో తేలిపోతున్నట్టు అనిపించి, కాదు .. కాదు.. నేనే అనుకుని .. కలవరింతలు, పలవరింతలు, కలలు .. పీడకలలు .. చీకటి గుహల్లో వెంబడించే నల్లకుక్కలు.

కళ్ళజోడు అద్దం ఊడిపోయింది పొద్దున్న.

కళ్ళజోడు లేకపోతే వాహనాలు, మనుషులు అన్నీ కేవలం ముద్దల్లాగా, కదిలే రంగురంగుల మసక మసక ఆకారాల్లాగా కనిపిస్తాయి. ఎప్పుడైనా నా కళ్ళజోడు పగిలిపోయినప్పుడో, హాస్టల్లో మరిచిపోయినప్పుడో ఎదురుగా

# ఒంగుటూరి మిఠాయిలు తాటికాయంతేసి

కోతులు కొమ్మల్ని ఊపినప్పుడల్లా
వానజల్లులు కురుస్తున్నాయి
వేపచెట్ల మీద నత్తలు
మెత్తగా కదులుతున్నాయి
నడక దారి అంతా
జర్రుబుర్రున జారుతోంది
కొండ మీద మేఘాలు
కురిసి వెళ్ళిపోయాయి

**నా** కళ్ళ ముందు పసుప్పచ్చ చుక్కలు నాట్యం చేస్తున్నట్టనిపిస్తోంది. తలనొప్పిగా ఉంది. ఏవేవో పిచ్చిమొక్కలు అడ్డదిడ్డంగా పెరిగి ఉన్నాయి. పిచ్చి తీగలు అల్లిబిల్లిగా పెద్ద పెద్ద చెట్లను అల్లుకుని ఉన్నాయి. అవన్నీ పిచ్చిమొక్కలు, పిచ్చి తీగలు. వాటి వల్ల మనకి ఏ ఉపయోగమూ లేదు. ఎక్కడ బడితే అక్కడే పెరుగుతాయి. పొరపాటున తింటే వాటి పిచ్చి మనకి కూడా అంటొచ్చు. పిచ్చి మొక్కలు, తెలివి తక్కువ పిల్లలు ఎవరికీ అక్కర లేదు.

చిన్నప్పుడు మా పక్క ఇంట్లో బుద్ధిమాంద్యం చాలా ఎక్కువ స్థాయిలో ఉన్న ఒక కుర్రవాడు ఉండేవాడు. మాటలూ రావు. బక్కపల్చగా పొడుగ్గా ఉండేవాడు, ఎప్పుడూ చొంగ కారుస్తూ మలమూత్రాదులన్నీ అక్కడే. ఒక గోచీ మాత్రం ఉండేది. ఇంటి దొడ్డి వాకిట కూర్చోపెట్టేవారు. రాత్రనక పగలనక ఎండలో, మంచులో, వానలో అక్కడే ఉండేవాడు, "ఊ..ఊ..ఊ.." అంటూ ముందుకీ వెనక్కీ ఊగుతూ.

ఎప్పుడు ఆ గోడ పక్క నిలబడ్డా "ఊ..ఊ..ఊ..ఊ..' అన్న మూలుగు వినిపిస్తుండేది. మా తమ్ముడు సునీల్, నేనూ మా ఇంటి గోడ ఎక్కి ఆ అబ్బాయిని  తొంగి తొంగి చూసేవాళ్ళం. ఎప్పుడన్నా పండగలప్పుడు ఒక కొత్త చొక్కా తగిలించేవారు. అప్పుడు ఆ అబ్బాయి ఆనందంతో ఊ..ఊ..ఊ.. అంటున్నట్టు అనిపించేది.

ఏదో ఎముక భూమిలోంచి పొడుచుకు వచ్చింది. మనిషిదో జంతువుదో మరి. ఎండిపోయిన ఆకులు నేల అంతా పరుచుకుని ఉన్నాయి. సన్నగా గాలి మొదలైంది. ఆకులు అన్నీ ఒక దిశలో నెట్టివేయబడుతున్నాయి. నెమ్మదిగా నేల మీద పరుచుకున్న ఎండిన ఆకులు పైకి ఎగరడం మొదలైనది. కుమ్మరి చక్రం మీద తిరుగుతున్న కుండలాగా ఆకులు గాలిలో సుడులు తిరుగుతున్నాయి.

గుండ్రంగా తిరిగే దర్వేష్‌ల్లాగా ఆకులు గుండ్రంగా తిరుగుతూ తిరుగుతూ తిరుగుతూ ఎగురుతున్నాయి.

తాతయ్య మంచి అందగాడు. దాదాపు ఆరడుగుల ఎత్తు, బంగారు రంగు, కోటేరు లాంటి ముక్కు వగైరా వగైరాలతో ఏ జర్మనీ నుంచో ఇక్కడికి తప్పిపోయి వచ్చినట్లు ఉండేవాడు. ఆయన సంస్కృతం ఉపాధ్యాయుడు. సంస్కృతాంధ్రాలలో దిట్ట. మహా పొదుపరి. పది రూపాయలు చెప్పిన వస్తువును పావలాకు బేరం ఆడాలని చూసేవాడు. రిక్షా ఎందుకూ, నాలుగు వైపులా చూసుకుంటూ, దైవస్మరణ చేసుకుంటూ పది అడుగులు వేస్తే పోలా, పుస్తకాలు కొని చదవడం దేనికీ దండగ, ఎవరినైనా అడిగి పుచ్చుకుని చదివిస్తే పోదూ, వెలిసిపోతే ఏం? చిరిగిపోయిందాకా తొడుక్కోవచ్చు లేవయ్యా! లాంటి

# కవి మరణం

పదాలు అటూ ఇటూ పరుగులు తీస్తాయి
అర్థాలు ఎటెటో దిక్కులు చూస్తాయి
ఆలోచనలు ముందుకీ వెనక్కి వూగిసలాడతాయి
చివరికి, శూన్యంలోంచి పువ్వులు రాలుతాయి

పొట్టలోంచి దగ్గుపైకి ఎగదన్నుకొని వస్తోంది. ప్రతి శీతాకాలము, వర్షాకాలము నాకు దగ్గు,జలుబు వస్తాయి. మొదట్లో చిరాకుగా ఉంటుంది. తర్వాత దగ్గడమూ, చీదడమూ అలవాటై పోతాయి. కొన్నాళ్ళకి అలా దగ్గడంలో, ముక్కు చీదుకోవడంలో ఏదో ఆనందం కలుగుతుంది. కొంచెం దగ్గు వస్తుంటే ఇంకా దగ్గాలని, కొంచెం ముక్కు కారుతుంటే ఇంకా ఇంకా చీదాలని అనిపిస్తుంది. మనం దగ్గుతుంటే జాలిగా చూస్తూ “డాక్టరుకు చూపించు కోరాదు?” అని చుట్టు పక్కల వాళ్ళు అంటుంటే ఇంకా ఇంకా దగ్గుతూ, చీదుతూ చూపించానండీ, ఎన్ని మందులు వాడినా తగ్గడం లేదు అంటూ దీనంగా మొహం పెట్టడం లోలోపల గిలిగింతలు పెడుతుంది. జలుబు గొంతుతో మాట్లాడుతుంటే కొత్త జన్మ ఎత్తినట్టు భలే తాజాగా అనిపిస్తుంది. ఝండూబాం, టైగర్ బాం, విక్స్, నీలగిరి తైలం, యూకలిప్టస్ ఆకులు అన్ని వైపుల నుండి నా మీదకు ఎగిరిపడుతూ.. గదంతా యూకలిప్టస్ చెట్టుగా

మారిపోతుంది. పొగలు కక్కే నీళ్ళల్లో పసుపు వేసుకుని, దుప్పటి కింద, వేడి ఆవిరుల గూడులో, శాంతిసౌఖ్యాలు తేలి ఆడుతుండే ప్రపంచంలో, మరో ప్రపంచం... మరో ప్రపంచంలో జలుబు ముక్కుకి ఆవిరి పడుతుంటే మత్తుగా ఉంటుంది.

ఎంతమంది మేధావులు ఈ భూమి మీద పుట్టారు! గిట్టారు! బతికి ఉన్నప్పుడు వాళ్ళు ఎక్కడెక్కడో తిరిగారు, ఏవిటేవిటో అరిచారు. సిద్ధాంతాలు చేసి ఎన్నో రాద్ధాంతాలు చేశారు. కొంతమంది చొక్కాలు చించుకుని గొడవ చేసారు. కొంతమంది అసలు చొక్కాలే వేసుకోమన్నారు. తిక్కతిక్కగా వాగావో నీ చొక్కాతో నిన్నే వురేస్తానంటే, వేసుకో ఫో, అని చొక్కా విప్పి మన మొహాన కొట్టారు.

సన్యాసి గారిప్పుడు కాళ్ళు జాపుకుని చెక్క దువ్వెనతో తన పొడుగాటి జుట్టును దువ్వుకుంటున్నారు. దాదాపు అరవై ఏళ్ళ వయసు ఉండవచ్చు నతనికి. భార్యా పిల్లలు ఎక్కడున్నారో? అసలు పెళ్ళయిందో లేదో? స్మశానంలో కూర్చుని హాయిగా తల దువ్వుకుంటున్నాడు. మాధవ్ మామయ్య భార్య ఇప్పుడు ఎలా ఉందో? మామయ్య చనిపోకపోతే అప్పుడప్పుడు వెళ్ళి చూసి రావడానికైనా ఉండేది. మామయ్య అందమైనవాడు. మనోహరంగా కవిత్వం చెప్పేవాడు. మమ్మల్ని అందరినీ గణితంలో చిక్కు ప్రశ్నలు అడిగేవాడు. నన్ను తీసుకుని వెళ్ళి పొలాలు, తోటలు చూపించేవాడు. కొబ్బరి బోండాలు, తాటి ముంజెలు, మామిడి తాండ్ర, పూతరేకులు, నువ్వుల జీడీలు ఇవ్వన్నీ ఇప్పించేవాడు. పనస చెట్టు కింద కూర్చుని కవిత్వం రాసుకునేవాడు. అమ్మమ్మ చేసిచ్చిన కాఫీ తీసుకు వెళ్ళి ఇస్తే (పొద్దున్నించి సాయంకాలం దాకా గంట గంటకి ఒక కాఫీ, మధ్యలో భోజన విరామం) మొక్కజొన్న కంకి కొనుక్కోవడానికి పావలా ఇచ్చేవాడు.

**తేలిపోయే బుడగల కోసం**
**చేతులెత్తి ఎగరడం మానేస్తాను**
**వాలిపోయే గడ్డిపూల మధ్య**
**హాయిగా కాలం గడుపుతాను**

# పెళ్ళి

**మాటలెప్పుడో ఆగిపోయాయి**
**నక్షత్రాలు తళతళలాడాయి**
**ఒక్కసారి తాకగానే -**
**వెయ్యి పువ్వులు విచ్చుకున్నాయి**
**ఎన్ని ధవళ రాత్రులు వచ్చి వెళ్ళినా..**
**నా చేతి వేళ్ళ కింకా అదే పుప్పొడి**

గుంపులుగా ఎగిరితే, మందతో పాటు పోతే,

దండుతో పాటు సైనికుడిలా నడిస్తే, జీవితం జాడీలో ఆవకాయలా *భద్రంగా సాగిపోతుంది.*

వేటగాని వలలో చిక్కి విలవిలలాడినా ఏం ఫర్వాలేదు. గుంపులో గుడ్డిగా ఎగరడమా? అనుకున్న పక్షి, తోవ తప్పి కొండ కోనల్లో తిరుగాడినా ఏం ఫర్వాలేదు. మందలో మూగగా సాగిపోవడమా? అనుకున్న జంతువు, మనుషుల కాళ్ళ కింద నలిగిపోయి మరణించినా ఏం ఫర్వాలేదు. దండులో బానిసగా నడవడమా? అనుకున్న చీమ, కత్తి దూసి మృత్యుదేవతను యుద్ధానికి రావే,రా! అని తొడగొట్టి పిలిచినట్టే.

సాయంత్రం ఐదు కావొస్తోంది. చల్లగాలి పిచ్చి పట్టిన రెక్కల దయ్యంలా ఎగురుతోంది. చీకట్లు నగరం మీద చిరుగు పట్టిన నల్లని దుప్పట్లు పరుస్తున్నాయి. సన్యాసి అటూ ఇటూ పచార్లు చేస్తున్నాడు. మృత్యువు, ఆకలి సన్యాసికి రెండు వైపులా నడుస్తున్నట్లుంది.

పిడికిళ్ళు బిగించి రెక్కల దెయ్యం డొక్కలో బలంగా తంతున్నాడు.

అది సన్యాసి చుట్టూ గుండ్రంగా తిరిగింది.

గెడ్డంలో దూరి చిందర వందర చేసింది. అతనిపై గుడ్డని ఎగురగొట్టింది.

సన్యాసి దాని రెక్కలు పట్టుకుందుకు దాని వెనుకాల పరిగెట్టాడు.

అది పకపకా నవ్వి సన్యాసి పంచెని లాగింది.

సన్యాసి బొక్కబోర్లా పడ్డాడు పచ్చికలో.

తన కవితల చొక్కా
తొడుక్కొని వస్తాడు
కొన్ని దానిమ్మ పళ్ళూ
కోసుకొని తెస్తాడు
మా పాంట్ల కొసలు
ఎర్రమట్టిలో కొట్టుకుపోయిందాకా
నడుస్తూనే ఉందామంటాడు.
గుట్టల మీదకెక్కిస్తాడు
ఎక్కడ కూచుంటే ఏం
అని నిర్లక్ష్యంగా నవ్వుతాడు
రెల్లుగడ్డి కింది తాబేటి భాష
తనకు తెలుసని డబాయిస్తాడు
సరుగుడు తోటల్లో నా వెంటపడి
పరుగులు పెట్టిస్తాడు.
చెరువులోని చేప పిల్లలకు
గంటల కొద్ది మాటలు విసురుతాడు.
అప్పుడిక
హఠాత్తుగా లేచి నిలబడి

# అప్పుడు దేవాలయము తెర రెండుగా చిరిగెను

చేతులూపుతూ కనుమరుగౌతాడు సూర్యుడు
మిగిలిన వెలుతురును మింగుతుంది చీకటి
ఝూంకారాలు చెదిరిపోతాయి
పగలంతా పొడిచిన పక్షి  ఎగిరిపోతుంది.

మిణుకు మిణుకు తారల కింద
కనుచూపు మేర వరకు
గుసగుసలాడుతూ
పువ్వులు పువ్వులు
పువ్వులు విచ్చి
నదిలోకి విడిచిన
అరటి దొన్నె దీపాల్లా
ఊగుతాయి చలిగాలుల్లో

ఆశ్చర్యార్థకాలు
తాడిచెట్లు తప్ప
ఈ వింత చూడ్డానికి
ఆ దోవలో ఒక్క బాటసారీ ఉండడు.

ఐ

బూజు వేల్లాడుతూ ఉండేది నా గది నిండా.

విడిచిన బట్టలు కుప్పలు కుప్పలుగా ఉండేవి మంచం కింద.

ఉతకడానికి టైమేది? చిందర వందరగా పుస్తకాలు. ఆదివారం నాడు బిర్యాని పెడతారు మెస్సులో. అది నాకు నచ్చదు. ఆ రోజు తలంటు పోసుకుని హాస్టల్ ఆవరణలోని చెట్టు కింద కూచుని మబ్బుల్ని, కొండలనీ చూస్తూ గడుపుతాను. పరీక్షా ఫలితాలు వచ్చేటప్పుడు ప్రతి సంవత్సరము నాన్న తప్పకుండా వచ్చేవారు హాస్టల్‌కి. ఆయన ముందే యూనివర్సిటీకి వెళ్ళి, నేను పాస్ అయ్యానో లేదో కనుక్కుని వచ్చేవారు. ఓ రోజు దుప్పట్లన్నీ సర్ఫ్ నీళ్ళల్లో నానబెట్టాను, ఉతుక్కుందామని. ఆ రోజే జ్వరం వచ్చింది. రెండో రోజుకూ తగ్గలేదు. మూడో రోజూ జ్వరంగానే ఉంది. కానీ నానబెట్టిన బట్టలు? గుర్తొచ్చి జ్వరంలోనే హాస్టల్ వెనుక ఉన్న బట్టలుతుక్కునే చాకలి బండల దగ్గరికి వెళ్ళి ఎలాగోలా ఉతికేసాను వాటన్నింటినీ. అప్పుడు కళ్ళు తిరిగిపోతున్నట్టు అనిపించింది. ఆ బండల మీద పడి తల పగిలిపోతుందేమో అనిపించింది. ఇంత చిన్న విషయం ఇప్పుడెందుకు గుర్తుకు వచ్చిందో?

ఆకలి ఎక్కువైయింది. నీరసంగా ఉంది.

క్రిస్మస్ రోజు పెద్ద టీచరు గారు మా అందరినీ చర్చికి తీసుకెళ్ళారు. నన్ను, శ్రీనూనీ, కోటేశ్వరమ్మనీ.. అందరినీ.

కాస్త అన్నం తిని వెళ్ళవే అని అమ్మ చెబుతున్నా వినకుండా మళ్ళీ లేటయితే పెద్ద టీచరు గారు అరుస్తారంటూ వచ్చేసా చర్చికి. కోపం వస్తే నన్ను సైతానా అని తిడుతుంది.

క్రిస్మస్ కదా, ఆ రోజు ప్రత్యేక ప్రార్ధనలు. ఇది బ్రిటీషు వారు కట్టించిన చర్చి.

పెద్ద పెట్టున ప్రార్ధనా గీతాలు మొదలైనాయి.

యేహెూవా.. నా బలమా..

పరిశుద్ధ.. పరిశుద్ధ.. పరిశుద్ధ ప్రభువా...

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Bandi+Ra**

* * *